ఆరోగ్య కేంద్రాలకు సుస్తీ..!

● సిబ్బంది లేక ఇబ్బంది పడుతున్న రోగులు

బయ్యారం: ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యం చేసే వారు లేక పేద ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందని ద్రాక్షగా మారింది. నెలల తరబడి సిబ్బందిని నియమించడంలో ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా గతంలో 24 గంటలు రోగులకు వైద్యం అందుబాటులో ఉండేది. మండంలోని అన్ని గ్రామాల ప్రజలు అత్యవసర సమయంలో పీహెచ్‌సీకి వస్తే ప్రాథమిక చికిత్స అందించి, అవసరమైతే జిల్లా కేంద్రంలోని ఆస్పత్రికి మెరుగైన వైద్యం కోసం పంపించే వారు.

మూడు నెలలుగా ఖాళీగా ఏఎన్‌ఎం పోస్టులు

బయ్యారం పీహెచ్‌సీ పరిధిలో బయ్యారం–1, బయ్యారం–2, బయ్యారం–3, జగ్గతండా, వెంకట్రాంపురం, ఉప్పలపాడు, గౌరారం, బాలాజీపేట, రామచంద్రాపురం సబ్‌సెంటర్లలో పనిచేస్తున్న ప్రధాన ఏఎన్‌ఎంలు బదిలీపై వెళ్లడంతో మూడు నెలలుగా ఖాళీగా ఉన్నాయి. వీటి పరిధిలోని పలు గ్రామాల వాసులకు ఆరోగ్య సిబ్బంది వైద్య సేవలు అందించి అవసరమైన వారిని చికిత్స నిమిత్తం బయ్యారం పీహెచ్‌సీకి పంపిస్తారు. దీంతో ఆయా చోట్ల ఉన్న అదనపు ఏఎన్‌ఎంలు భారం మోయాల్సి వస్తోంది.



బయ్యారం పీహెచ్‌సీ

బయ్యారం పీహెచ్‌సీలో..

బయ్యారం పీహెచ్‌సీలో ప్రస్తుతం వైద్యుడిగా పనిచేస్తున్న సాగర్ మహబూబాబాద్ మండలం కంబాలపల్లి పీహెచ్‌సీ నుంచి డిప్యూటేషన్‌పై వచ్చారు. ఇదే పీహెచ్‌సీలో వైద్య సేవలు అందించాల్సిన నాలుగు స్టాఫ్‌నర్స్, ల్యాబ్‌టెక్నిషియన్, సీహెచ్‌ఓ, ఫార్మసిస్ట్, హెల్త్‌సూపర్‌వైజర్(ఫిమేల్), హెల్త్ అసిస్టెంట్(మేల్) పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో సర్కారు ఆస్పత్రిలో వైద్యం అందుబాటులో లేక ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో డబ్బులు పెట్టి వైద్యం చేయించుకోవాల్సి వస్తుంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు బయ్యారం పీహెచ్‌సీలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేసి మండల ప్రజలకు ప్రాథమిక వైద్యంను అందుబాటులో ఉంచాలని పలువురు కోరుతున్నారు.

దివ్యాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

నెహ్రూసెంటర్: గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులు, వితంతువులు, వృద్ధులకు ఇచ్చిన పింఛన్ పెంపు హామీని నిలబెట్టుకోవాలని వీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కుమార్ డిమాండ్ చేశాడు. గురువారం జిల్లా కేంద్రంలోని మంద కొమురమ్మనగర్ కాలనీలో సంఘం జిల్లా సన్నాహక సమావేశం జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ ఎండీ పాషా అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం రేవంత్‌రెడ్డి దివ్యాంగులకు రూ.6వేలు, వృద్ధులు, వితంతువులకు రూ.4వేల పింఛన్ పెంచుతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఉద్యమిస్తామని తెలిపారు. ఈనెలలో హైదరాబాద్‌లో సంఘం బహిరంగ సభ ఉంటుందని వివరించారు. కార్యక్రమలో ఎంఎస్‌పీ జాతీయ నాయకుడు గుగ్గిళ్ల పీరయ్య, చెలగోల వెంకన్న, బుడిగ శ్రీరాములు, రుద్ర తిరుపతి, భూక్య వెంకన్న, గుర్రం ప్రభాకర్, గుగులోత్ మోహన్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పాషా

పూర్తి సమాచారం సేకరించాలి



డోర్నకల్: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ద్వారా నిర్దేశించిన సమాచారాన్ని పూర్తిస్థాయిలో సేకరించాలని జెడ్పీ డిప్యూటీ సీఈఓ నర్మద ఆదేశించారు. సీరోలు మండలం మన్నెగూడెం గ్రామంలో జరుగుతున్న కుటుంబ సర్వేను గురువారం ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీఓ మీర్జా మున్వర్‌బేగ్ పాల్గొన్నారు.

గూడూరు: మండలంలో గురువారం రెండో రోజు జరుగుతున్న కుటుంబ సర్వేను మండల పరిషత్ అధికారి వీరస్వామి, ఎంపీఓ సత్యనారాయణ పరిశీలించారు.

చర్య తీసుకోవాలని వినతి

మహబూబాబాద్: గిరిజన సంక్షేమ శాఖ డీడీపై చర్య తీసుకోవాలని ఏబీఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఈ.సుధాకర్ డిమాండ్ చేశాడు. ఏబీఎస్‌ఎఫ్ సంఘం ఆధ్వర్యంలో గురువారం అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పోకు వినతిపత్రం అందించారు. డీడీ ఎటువంటి సెలవు పెట్టకుండానే విధులకు గైర్హాజరు అవుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ జిల్లా అధ్యక్షుడు యుగేందర్, బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి భాస్కర్ పాల్గొన్నారు.

ఇబ్బంది లేకుండా చూడాలి

గూడూరు: వరి ధాన్యంతో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఏడీఏ అజ్మీర శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో గురువారం వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్, ఇన్‌చార్జ్ తహసీల్దార్ కోమల, ఐకేపీ ఏపీఎం రవీందర్, ఏఈఓలు పాల్గొన్నారు.

‘వినియోగదారుల సమస్యల పరిష్కారమే లక్ష్యం’



సదస్సులో అధికారులకు ఫిర్యాదు చేస్తున్న రైతులు

కురవి: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వినియోగదారుల ఫోరం పనిచేస్తుందని (సీజీఆర్‌ఎఫ్) విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక టెక్నికల్ సభ్యుడు, సీఈ కె.రమేశ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతువేదికలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ఆధ్వర్యంలో ఫోరం సదస్సు నిర్వహించారు. పలువురు వినియోగదారులు సమస్యలను ఫిర్యాదులు అందించగా వారికి రశీదులు అందజేశారు. కార్యక్రమంలో ఫైనాన్స్ సభ్యుడు ఆర్.చరణ్‌దాస్, స్వతంత్ర సభ్యుడు రామారావు, ఎస్‌ఏఓ రమాదేవి, డీఈ విజయ్, ఏడీఈ రమేశ్, కురవి ఏఏఓ ఈఆర్‌ఓ ఎం.రమేస్, ఏఈలు శారద, మహేందర్‌బాబు, సుమన్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

నెహ్రూసెంటర్: రాష్ట్రంలో ఉన్న కళాకారులను ప్రభుత్వం ఆదుకుని జీవనభృతి కల్పించాలని ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నక్క సైదులు అన్నారు. జిల్లా కేంద్రంలోని జగన్నాథ భవన్‌లో పీఎస్‌ఎం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 16, 17 తేదీలలో జరగనున్న సీపీఎం జిల్లా మహాసభల్లో కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని నృత్యాలు, డప్పు చప్పుళ్ల వంటి కళా ప్రదర్శనలు ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో నాయకులు నూనె శ్రీనివాస్, బోర స్వామి, నాగరాజు, మచ్చ వెంకన్న, నరేందర్, హరిత, మల్లేష్, రాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సైదులు

న్యాయం చేయాలని ఆందోళన



ఆందోళన చేస్తున్న కుటుంబ సభ్యులు

బయ్యారం: వైన్‌షాపులో పనిచేస్తూ రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తికి వైన్ షాప్ యాజమాన్యం ఆర్థికసాయం చేస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని ఆరోపిస్తూ మృతుడి కుటుంబ సభ్యులు గురువారం వైన్‌షాపు ఎదుట ఆందోళన నిర్వహించారు. మండలంలోని సంతులాల్‌పోడుతండాకు చెందిన బాణోత్ ప్రేమ్‌కుమార్ 2022లో జగ్గతండాలోని వైన్‌షాపులో పనిచేస్తూ విధులు ముగించుకొని మోటార్ సైకిల్‌పై ఇంటికి వెళ్తున్నాడు. ఈక్రమంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా అప్పటి వైన్ షాపు యాజమాన్యం రూ.1.50లక్షలు ఇస్తామని, తక్షణ సహాయంగా రూ.50వేలు అందజేశారు. రెండు సంవత్సరాలు గడిచినా మిగతా ఆర్థికసాయం ఇవ్వలేదు. దీంతో మృతుడి భార్య రాజేశ్వరితోపాటు కుటుంబ సభ్యులు షాపు ముందు బైటాయించారు. విషయం తెలుసుకున్న ఎస్సై తిరుపతి వారిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి యాజమాన్యంతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వటంతో ఆందోళన విరమించారు.

క్రైం కార్నర్..

చికిత్స పొందుతున్న మహిళ మృతి

డోర్నకల్: కుటుంబ తగాదాల నేపథ్యంలో వారం రోజుల క్రితం నిప్పంటించుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మహిళ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. సీఐ బి.రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక రాజుతండాకు చెందిన లావుడ్యా సోనూ(36) మద్యం మత్తులో ఉన్న భర్త సురేష్‌తో ఈనెల 1న గొడవపడింది. ఆత్మహత్య చేసుకుంటానంటూ భర్త ఎదుటే ఒంటిపై డీజిల్ పోసుకుని నిప్పంటించుకునే ప్రయత్నం చేసింది. తన వద్ద ఉన్న అగ్గిపెట్టె తడిసి వెలగకపోవడంతో తన భార్య చనిపోతానంటూ బెదిరిస్తుందని బావించిన సురేష్ తన వద్ద ఉన్న అగ్గిపెట్టెను వెలిగించగా ఇద్దరికి నిప్పంటుకుంది. సోనూకు 90శాతం గాయాలు కాగా సురేష్‌కు కాళ్లు చేతులు కాలాయి. ఎంజీఎంలో చికిత్స పొందుతున్న సోనూ పరిస్థితి విషమించడంతో గురువారం మృతి చెందింది. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సమయంలోనే సోనూ నుంచి ఫిర్యాదు తీసుకున్నామని, మృతదేహాన్ని ఎంజీఎంలో భద్రపర్చి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

యువతి ఆత్మహత్యాయత్నం

గార్ల: మండలంలోని అంకన్నగూడెం గ్రామానికి చెందిన ఓ దివ్యాంగురాలు గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ట్యాబ్లెట్లు అధిక మోతాదులో మింగి అపస్మారక స్థితిలోకి వెళ్లింది. గమనించిన కుటుంబ సభ్యులు క్షతగాత్రురాలును గార్ల సీహెచ్‌సీ ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. మెరుగైన వైద్యం కోసం 108 వాహనం ద్వారా మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు 108 సిబ్బంది రవి తెలిపాడు. ఆత్మహత్యాయత్నానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

గుర్తుతెలియని వ్యక్తి మృతి



మహబూబాబాద్ రూరల్: గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చోటుచేసుకుందని టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్ గురువారం తెలిపారు. మృతుడిని గుర్తుపట్టడానికి ఎలాంటి ఆధారాలు కూడా దొరకలేదని, యాచకుడిలా కనిపిస్తున్నాడన్నారు. వయసు సుమారు 60 సంవత్సరాల వరకు ఉంటుందని, మృతదేహాన్ని మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి మార్చురీ గదిలో భద్రపరిచామన్నారు. వివరాలు తెలిసిన వారు సీఐ సెల్ ఫోన్ నంబర్ 87126 56930, మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ నంబర్ 87126 56933 తెలియజేయాలని కోరారు.

షార్ట్ సర్క్యూట్‌తో సామగ్రి దగ్ధం

గార్ల: విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో ఓ ఇంట్లో రూ.2లక్షల విలువ చేసే ఇంటి ఉపకరణాలు కాలిపోయినట్లు ఇంటి యజమాని గంగావత్ వెంకట్‌లాల్ గురువారం తెలిపాడు. మండలంలోని పెద్దకిష్టాపురం గ్రామంలో తనకు సొంత ఇల్లు ఉందన్నారు. ఉద్యోగ రీత్యా ఇంటికి తాళం వేసి, ఖమ్మంలో నివాసం ఉంటున్నట్లు పేర్కొన్నాడు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి ఇంట్లో ఉపకరణాలు కాలిపోయినట్లు తెలిపాడు.

సంక్షిప్త సమాచారం

నేడు సీసీఐ కొనుగోళ్లు ప్రారంభం

కేసముద్రం: కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో ఈనెల 8న (శుక్రవారం) సీసీఐ కొనుగోళ్లను ప్రారంభించనున్నట్లు మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కొనుగోళ్లను మార్కెట్‌లోని పత్తియార్డులో ఎమ్మెల్యే భుక్య మురళీనాయక్ ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.

అర్హులందరికీ ఇళ్లు ఇవ్వాలి

నెహ్రూసెంటర్: అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని సీపీఎం పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాంనాయక్ అన్నారు. పార్టీ ఏటిగడ్డశాఖల మహాసభ గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో సమ్మెట రాజమౌళి, రావుల రాజు, రాములు, చిన్ని పాల్గొన్నారు.

విద్యార్థులకు సోలార్ లైట్ల పంపిణీ

కొత్తగూడ: బాలవికాస స్వచ్ఛంద సంస్థ అందించిన సోలార్ లైట్లను ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం రవీందర్‌రెడ్డి గురువారం విద్యార్థులకు అందించారు. లైట్లు అందించిన బాలవికాస సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకన్న పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన

మహబూబాబాద్ అర్బన్: క్యాన్సర్‌కు చికిత్స లేదని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.లక్ష్మణ్ నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఐఐఐ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్యాన్సర్‌పై అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ అనిత, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు అన్నపూర్ణ, శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలు ఈనెల 15 వరకు పొడిగిస్తున్నట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్‌నాయక్, కోఆర్డినేటర్ హతిరామ్ గురువారం తెలిపారు.

హెచ్‌ఎంకు సన్మానం



కేసముద్రం: కేసముద్రంవిలేజ్ జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎంగా, తెలంగాణ ప్రభుత్వ ఉచిత పాఠ్యపుస్తకాల డిస్ట్రిక్ మేనేజర్‌గా చీకటి వెంకట్రాంనర్సయ్య బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, ఉప్పరపల్లి గ్రామ జెడ్పీహైస్కూల్‌లో పూర్వవిద్యార్థులు గురువారం సన్మానించారు. కార్యక్రమంలో శ్రీరామోజు మహేశ్వరాచారి, సంపత్‌కుమార్, వెంకన్న, శ్రీను పాల్గొన్నారు.

అమరులను స్మరించుకోవాలి

కురవి: అమరుల ఆశయ సాధన కోసం ఉద్యమించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు మండల వెంకన్న పిలుపునిచ్చారు. అమరవీరుల సంస్మరణ సభలో భాగంగా మండలంలోని కొత్తూరు(జీ) శివారు బంచరాయి తండా గ్రామంలో బుధవారం రాత్రి వాంకుడోత్ హచ్చు స్మారక స్థూపం వద్ద ఎర్ర జెండా ఎగురవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు రూప్లా, పాపయ్య, లింగన్న, దేవేందర్, చైతన్య పాల్గొన్నారు.

జయప్రదం చేయండి

గార్ల: సీపీఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి విజయసారథి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని రాంపురం గ్రామంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కట్టెబోయిన శ్రీనివాసరావు, మండల కార్యదర్శి జంపాల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

లంబాడీల మాతృభాష గోర్‌బోలీ చేర్చాలి

కేసముద్రం: లంబాడీల మాతృభాషను గోర్‌బోలీ చేర్చాలని రాష్ట్ర గోర్‌బోలీ నాయకుడు గుగులోతు దస్రూనాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు మంగీలాల్, వాంకుడోతు రవినాయక్, భుక్య వెంకన్న పాల్గొన్నారు.

సన్మానం

నెల్లికుదురు: తొర్రూర్ ఏఎంసీ డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేసిన కాలేరు మల్లేశం, జాగిరి యాకసాయిలు, తూళ్ల నరేందర్, గుగులోతు భాస్కర్‌లను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయిని సత్యపాల్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షుడు బాలాజీ నాయక్ పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

నెల్లికుదురు: అవినీతి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారం కెనరా బ్యాంకు మేనేజర్ నరసింహరావు కోరారు. మండలంలోని మేచరాజుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం హెచ్‌ఎం మంగతాయి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవినీతి నిర్మూలనపై వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. అనంతరం బహుమతులు అందించారు.

చదువుకుంటేనే ఉజ్వల భవిష్యత్



పెద్దవంగర: కష్టపడి చదువుకుంటేనే ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఎంఈఓ శ్రీనివాస్, హెచ్‌ఎం కళాధర్ అన్నారు. గురువారం మండలంలోని అవుతాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల్లోని 160 మంది విద్యార్థులకు అదే పాఠశాల్లో గణిత ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న గంగిశెట్టి రమేష్ కుమార్ తన సొంత ఖర్చులతో రూ.15 వేల విలువ చేసే టై, బెల్టులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామ్మోహన్, రవి, శ్రీను, నరసింహ రావు, శ్రీనివాస్, సురేందర్ పాల్గొన్నారు.

ఏకపక్ష నిర్ణయాన్ని ఖండిస్తున్నాం..

మహబూబాబాద్ అర్బన్: జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి నియామకంలో జిల్లా విద్యాశాఖాధికారి ఏకపక్ష నిర్ణయాన్ని టీఎస్ యూటీఎఫ్ ఖండిస్తుందని సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర విద్యా శాఖ నిర్వహించిన సెక్టోరియల్ ఆఫీసర్–2 పరీక్షలో జిల్లాలో నలుగురు ఉపాధ్యాయులు అర్హత సాధించారన్నారు. అందులో ఒక టీచర్ జాయిన్ అయి కొద్ది రోజులు విధులు నిర్వహించిన తర్వాత మళ్లీ తిరిగి తన పాఠశాలకు వెళ్లాడన్నారు. మిగితా ముగ్గురు అర్హత సాధించిన ఉపాధ్యాయులను పరిగణలోనికి తీసుకోకుండానే పరీక్ష రాయని వారిని ఏక పక్షంగా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్‌గా నియమించారన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఒకరి పేరునే కలెక్టర్ సిఫార్సు చేసినట్లు తెలిసిందన్నారు. పారదర్శకంగా జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారిని నియామించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి యాకూబ్, నాగమల్లయ్య, మండల బాధ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథం అవసరం

మహబూబాబాద్ అర్బన్: పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథం అవసరమని జన విజ్ఞాన వేదిక సీనియర్ సభ్యులు ప్రతాపని మంగపతిరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని కంకరబోర్డు ప్రభుత్వ పాఠశాలలో గురువారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ సంబురాల కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మాలోతు కోట్య, రాష్ట్ర బాధ్యులు తడకమల్ల బ్రహ్మం, మాదేవి, మైస నాగయ్య, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, నరేందర్‌రెడ్డి, సునీత, జంపయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మానుకోట మున్సిపల్ పరిధిలోని జమాండ్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో చెకుముకి సైన్స్ ప్రశ్నపత్రాలను హెచ్‌ఎం సమ్మెట వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు విడుదల చేశారు.

సైన్స్‌తోనే సమగ్రాభివృద్ధి సాధ్యం

మరిపెడ: సైన్స్‌తోనే సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని తహసీల్దార్ సైదులు అన్నారు. మరిపెడలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సంబురాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరేష్‌రెడ్డి, రామ్మోహన్ పాల్గొన్నారు.

దంతాలపల్లి: మండలంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చెకుముకి పోటీ పరీక్ష నిర్వహించారు.



మహబూబాబాద్ అర్బన్: ప్రశ్నపత్రాలను విడుదల చేస్తున్న హెచ్‌ఎం

కార్యక్రమంలో హెచ్‌ఎం వేణుమాధవరెడ్డి, శ్రీదేవి, మంజుల, రమేశ్ పాల్గొన్నారు.

తొర్రూరు: విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీసేందుకు టాలెంట్ టెస్టులు దోహదపడతాయని ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో చెకుముకి టాలెంట్ టెస్టు నిర్వహించారు ప్రిన్సిపాల్ విజయ రత్నమాల, ప్రతినిధులు యాకయ్య, కుమార్ పాల్గొన్నారు.

చిన్నగూడూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ రవికుమార్, జంపాల చక్రధర్, సుగుణాకర్ పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పెద్దవంగర: ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి నిర్వాహకులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. దళారులను నమ్మి రైదులు మోసపోవద్దని సూచించారు. నిర్వాహకులు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద వసతులు కల్పించాలన్నారు. సరిపడా కాంటాలు, ప్యాడీ క్లీనర్లు అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, తహసీల్దార్ మహేందర్, ఎంపీడీఓ వేణుమాధవ్, ఏఓ స్వామి నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, బీసు హరికృష్ణ, ఏపీఎమ్ రమణాచారి, సీసీలు పద్మమ్మ, సుధాకర్, నూకల అనిల్, రైతులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

యువత సన్మార్గంలో పయనించాలి



ట్రోఫీ అందజేస్తున్న ఎస్సై జీనత్‌కుమార్

గార్ల: నేటి సమాజంలో యువత చెడు వ్యసనాలను వీడి సన్మార్గంలో పయనించినప్పుడే వారికి ఉజ్వల భవిష్యత్ లభిస్తుందని ఎస్సై జీనత్‌కుమార్ అన్నారు. గురువారం గార్లలో జరిగిన 3 జిల్లాల స్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఆయన షీల్డ్‌లు అందజేశారు. బాస్కెల్‌బాల్‌లో ప్రథమ బహుమతి మహబూబాబాద్ జట్టు గెలుచుకోగా, ద్వితీయ బహుమతి గార్ల, తృతీయ బహుమతి ఖమ్మం జట్టు గెలుపొందింది. బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సూత్రపు జయశంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ క్రీడాపోటీల్లో పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, సీపీఎం నాయకుడు కందునూరి శ్రీనివాసరావు, మండల కార్యదర్శి అలువాల సత్యవతి, విశ్రాంత పీడీ రామన్న, షటిల్ నేషనల్ క్రీడాకారుడు సాంబమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక



మహబూబాబాద్ రూరల్: రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు మండలంలోని కంబాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కారం ముకేష్ ఎంపికయ్యాడని పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం సోమ విష్ణువర్ధన్ గురువారం తెలిపారు. పీఈటీ మహంకాళి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు రామసహాయం శ్రీధర్ రెడ్డి, ఉప్పలయ్య, సోహెన్, శ్రీనివాసరావు, తిరుపతి, శిబారాణి విద్యార్థికి అభినందనలు తెలిపారు.

ఫెన్సింగ్ క్రీడలకు..

తొర్రూరు: ఎస్‌జీఎఫ్ఐ రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ క్రీడల్లో ప్రతిభ కనబర్చిన స్థానిక సిద్ధార్థ హైస్కూల్ విద్యార్థి జాతీయ పోటీలకు విద్యార్థి విక్రాంత్ సత్తా చాటాడు. ఈనెల 12 నుంచి 16 వరకు జమ్ముకశ్మీర్‌లో జరిగే జాతీయ ఫెన్సింగ్ పోటీల్లో పాల్గొననున్నారు. విద్యార్థిని పాఠశాల చైర్మన్ ముత్తినేని సోమేశ్వర్‌రావు, కరస్పాండెంట్ ముత్తినేని జయప్రకాష్‌లు అభినందించారు.

పెద్దవంగర: రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ అథ్లెటిక్స్ పోటీలకు మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని సాత్విక ఎంపికైందని ఎంఈఓ బుదారపు శ్రీనివాస్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల్లో నిర్వహించిన సమావేశంలో పీఈటీ ప్రభాకర్, విద్యార్థిని ఆయన అభినందించారు.

బాస్కెట్ బాల్ పోటీలకు..



కురవి: రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు మండలంలోని రాజోలు జెడ్పీ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్‌ఎం ఆళ్ల రవికుమార్, పీడీ కాశీనాథ్ గురువారం తెలిపారు. ఎంపికైన విద్యార్థులు జరుపుల లక్షిత, బి.రాకేష్‌లను ఉపాధ్యాయులు అభినందించారు. మండలంలోని మోద్గులగూడెం జెడ్పీ హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని వర్షశ్రీ రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం మోత్కూరి సత్యనారాయణచారి, పీడీ దార్ల సునీల్ తెలిపారు. ఎంపికైన విద్యార్థిని ఉపాధ్యాయులు అభినందించారు.

సాఫ్ట్‌బాల్ పోటీలకు..

కురవి: మండలంలోని నేరడ మోడల్ కాలేజీకి చెందిన విద్యార్థి రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు గురువారం పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్, పీడీ సురేష్ తెలిపారు. ఈనెల 8నుంచి 10వ తేదీ వరకు బెల్లంపల్లిలో జరిగే అండర్–19 విభాగం రాష్ట్రస్థాయి పోటీల్లో డి.పవన్ పాల్గొంటారని వివరించారు. విద్యార్థిని అభినందించారు.

జాతీయస్థాయి పోటీలకు..



కేసముద్రం: జాతీయస్థాయి వుషూ పోటీలకు మండలంలోని కల్వల జెడ్పీ హైస్కూల్‌కి చెందిన భుక్య కావ్యశ్రీ అనే విద్యార్థిని ఎంపికైనట్లు హెచ్‌ఎం బండారు నరేందర్, పీడీ కొప్పుల శంకర్ గురువారం తెలిపారు. ఇటీవల మండంల కేంద్రంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వుషూ పోటీల్లో కావ్యశ్రీ పాల్గొని బంగారు పతకాన్ని, జాటోత్ బన్ని వెండి పతకాన్ని గెలుచుకున్నట్లు పేర్కొన్నారు.

ఆర్థికసాయం



గార్ల: ఇటీవల సీతంపేట గ్రామంలో హత్యకు గురైన గుమ్మడి మహేష్ కుటుంబానికి ఎంపీడీఓ మంగమ్మ, పంచాయతీ కార్యదర్శులు కలిసి రూ.43,500 ఆర్థికసాయం గురువారం అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శులు అజ్మీర కిషన్, అభిలాష్, వెంకటేష్, రామకృష్ణ, రమేశ్ పాల్గొన్నారు.

రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జగదీశ్వర్



నర్సింహులపేట: పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నర్సింహులపేట గ్రామానికి చెందిన కొండబత్తిని జగదీశ్వర్ ఎన్నికైనట్లు గురువారం సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల వెంకన్న ప్రకటించారు.

సీడీఎంఏకు వినతి

మహబూబాబాద్: మానుకోట మున్సిపాలిటీకి చెందిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని వైస్ చైర్మన్ మార్నెని వెంకన్న డిమాండ్ చేశాడు. హైదరాబాద్‌లో సీడీఎంఏ శ్రీదేవిని గురువారం వెంకన్న కలిసి నిదుల విడుదల విషయంపై వినతిపత్రాన్ని అందజేశారు. మోడల్ మార్కెట్, వైకుంఠధామాలకు సంబంధించిన రూ.3.20కోట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.